జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
## భద్రాద్రి కొత్తగూడెం
గురువారం | 20 | ఫిబ్రవరి | 2025 ◆ పేజీలు : 6



## క్రీడలు, వ్యాయామంతో మానసిక ఉల్లాసం

బోధనా సిబ్బంది క్రీడల్లో పాల్గొనటమే విజయం... భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్

వ్యవసాయ కళాశాల ప్రాంగణంలో సాగు చేస్తున్న మునగపంటను పరిశీలించిన జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్



2 లో...

అవినీతిమయంగా మారిన కొత్తగూడెం సబ్ రిజిస్టర్ కార్యాలయంలో పరిస్థితులు ఇంకా మారడం లేదు. గత కొంతకాలంగా ఇక్కడ పని చేస్తున్న అధికారులు పలు అవినీతి ఆరోపణలతో మారుతూ వస్తున్నారు. ఏ కొత్త అధికారి ఇక్కడ బాధ్యతలు తీసుకున్న అక్రమ వసుల్లె మా బాధ్యత అన్నట్టుగా వ్యవహరిస్తున్నారు. దీంతో కొత్తగూడెం సబ్ రిజిస్టర్ కార్యాలయం అవినీతికి కేంద్ర బిందువుగా మారింది.




# అక్రమ వసూళ్లే... మా కర్తవ్యం

2 లో..



◆ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ప్రజాజ్యోతి

● కొత్తగూడెం సబ్ రిజిస్టర్ తీరు ● డాక్యుమెంట్ రైటర్లదే హవా ● అక్రమార్కుడు నరేష్ చెప్పిందే రేటు ● నేరుగా సబ్ రిజిస్టర్ తో లావాదేవీలు ● కొన్నిచోట్ల నకిలీ పత్రాలతో వివాదాలు ● ప్రశ్నిస్తే రూల్స్ బయటకు తీసి మెలిక ● వేణు మాధవుని అవినీతి బాగోతం ● పుష్పాని తలపిస్తున్న అక్రమ అధికారి హవభావాలు..?

# లక్ష్యంపై గురిపెట్టండి

ఉన్నత చదువులకు బాటలు వేసుకోవాలి


మంచి మార్కులతో దీర్ఘ సాధించినప్పుడే మీ కష్టనికి ఫలితం దక్కుతుంది

అనుకున్న లక్ష్యానికి చేరు కావడమే ధ్యేయంగా పెట్టుకోవాలి... ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్



2 లో...

- కనీస నియమాలు పాటించని వైనం
- కొన్ని బంకుల్లో వసతులు ఫుల్
- మరికొన్ని బంకుల్లో వసతులు నిల్
- మరుగుదొడ్లు, గాలి యంత్రాలు ఎక్కడా!
- మొక్కుబడిగా పెట్రోల్ బంకుల నిర్వహణ?
- కానరాని స్టాక్, ధరల పట్టిక!
- మౌలిక వసతుల ఏర్పాట్ల పట్ల నిర్లక్ష్యమా!
- ఓ బంకులో అధికారుల ఆకస్మిక తనిఖీలు?
- నిబంధనలు పాటించాలని ఆగ్రహం
- పెడచెవిన పెట్టిన బంకు నిర్వాహకులు
- అధికారులు స్పందించాలని పలువురి వేడుకోలు




6 లో..

# పెట్రోల్ బంకుల్లో... నిబంధనలు పాతర..?

జిల్లాలోని పెట్రోల్ బంకులలో ప్రభుత్వ నిబంధనలకు పాతర వేస్తున్నట్లు తెలుస్తుంది. కొన్ని పెట్రోల్ బంకులలో నిబంధన మేరకు నిర్వహిస్తున్న కానీ మరికొందరు తమను ఎవరు అడుగుతారని ధీమాలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నట్లు సమాచారం. వాస్తవానికి గ్రామీణ ప్రాంతాల్లో పెట్రోల్ బంకు ఏర్పాటు చేయాలంటే సింగిల్ డిస్పెన్సింగ్ యూనిట్ కు 800 చదరపు మీటర్ల స్థలం, 2 డిస్పెన్సింగ్ యూనిట్ల కోసం 1200 చదరపు మీటర్ల స్థలం అవసరం. అర్బన్ ప్రాంతాల్లో సింగిల్ డిస్పెన్సింగ్ యూనిట్ కు 500 చదరపు మీటర్లు, 2 డిస్పెన్సింగ్ యూనిట్లకు 800 చదరపు మీటర్ల స్థలం అవసరం ఉంటుంది.

◆ ఇల్లందు, ప్రజాజ్యోతి

## నూకల మాతృమూర్తి మృతి పట్ల సంతాపం తెలిపిన కొత్వాల



*పాల్వంచ, ఫిబ్రవరి 19 (ప్రజాజ్యోతి ):*

పాల్వంచ పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు నూకల మాతృమూర్తి ఇటీవల మృతి చెందారు,బుధవారం పాల్వంచ కాంట్రాక్టర్స్ కాలనీలోని నూకల రంగారావు స్వగృహానికి రాష్ట్ర మార్క్ఫెడ్ డైరెక్టర్, డీసీఎంస్ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు తోపాటు కొత్తగూడెం నియోజకవర్గానికి చెందిన కాంగ్రెస్ నాయకులు వెళ్లి నూకల రంగారావును పరామర్శించారు,ఆయన తల్లి మరణం పట్ల సంతాపం తెలిపి, ప్రగాఢ సానుభూతి తెలిపారు,ఈ కార్యక్రమంలో కొత్తగూడెం సొసైటీ చైర్మన్ మండే వీరహన్మంతరావు, పాల్వంచ మండల కాంగ్రెస్ అధ్యక్షులు కోండం వెంకన్న, సుజాతనగర్ మండల కాంగ్రెస్ అధ్యక్షులు చింతలపూడి రాజశేఖర్, చుంచుపల్లి మండల కాంగ్రెస్ అధ్యక్షులు ఆంతోటి పాల్, కాంగ్రెస్ నాయకులు స్క్ చాంద్ పాషా, భూక్యా గిరి ప్రసాద్, దొప్పలపూడి సంతోష్, కట్టా సోమయ్య తదితరులు పాల్గొన్నారు.

## క్రీడలు, వ్యాయామంతో మానసిక ఉల్లాసం



*అశ్వారావుపేట, ఫిబ్రవరి 19, ప్రజాజ్యోతి:*

క్రీడలతో, మనసిక ఉల్లాసం ఉంటుందని, ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ యూనివర్సిటీ పరిధిలోని బోదన సిబ్బందికి నిర్వహిస్తున్న క్రీడా పోటీలలో విద్యార్థులు కంటే బోధన సిబ్బంది ఉత్సాహంగా ఉన్నారని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ అన్నారు. బుధవారం అశ్వారావుపేట వ్యవసాయ కళాశాలలో యూనివర్సిటీ స్థాయి బోధన సిబ్బందికి క్రీడా సాహితీ, సంస్కృతిక పోటీలను యూనివర్సిటీ డా. సిహెచ్ వేణుగోపాల్ రెడ్డి, యూనివర్సిటీ అబ్జర్వర్ డా.సురేష్, కళాశాల అసోసియేట్ డీల్ డా. జె .హేమంత్ కుమార్ తో కలిసి కలెక్టర్ జితేష్ వి పాటిల్ శాంతి పావురాలు ఎగురవేసి క్రీడలను ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ బోధన సిబ్బంది క్రీడలలో పాల్గొనటమే విజయమని,గెలుపోటములను లెక్కచేయకుండా క్రీడ స్ఫూర్తితో చూడాలన్నారు. నేను గతంలో కామారెడ్డిలో విధులు నిర్వహించానని, అక్కడ పరిస్థితులు ఇప్పుడు భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో పరిస్థితిలో వేరువేరుగా ఉన్నాయని, ఒక్కో ప్రాంతంలో ఒక్కో రకమైన సంస్కృతి , భావాలు ఉంటాయన్నారు. ఉద్యోగులు అనేక ప్రాంతాల్లో పనిచేయడం వలన అక్కడ పరిస్థితులపై అవగాహన కలిగి ఉంటారన్నారు. అనంతరం వ్యవసాయ కళాశాల ఆవరణంలో సాగుతున్న మునగ పంటను కలెక్టర్ పరిశీలించారు జాగ్రత్తలను శాస్త్రవేత్తలను అడిగి తెలుసుకున్న ఆయన మునగ సాగుతో రైతులకు మంచి ఆదాయం వస్తుందని, వారికి అవగాహన కల్పించాలన్నారు. శాస్త్రవేత్తలు రైతులకు అందుబాటులో ఉంటూ వ్యవసాయ అభివృద్ధికి సహకరిస్తూ వ్యవసాయ ఉద్యాన పంటలపై ప్రభుత్వం ఇచ్చే రాయితీలను వారికి అందేలా కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో డా.మధుసూదన్ రెడ్డి, డా. శ్రావణ్ కుమార్, యూనివర్సిటీలోని 4 జోన్ల పరిధిలోని వ్యవసాయ కళాశాల బోధనా సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# అక్రమ వసూళ్లే మా కర్తవ్యం

*భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ఫిబ్రవరి 19, (ప్రజాజ్యోతి):*

అవినీతిమయంగా మారిన కొత్తగూడెం సబ్ రిజిస్టర్ కార్యాలయంలో పరిస్థితులు ఇంకా మారడం లేదు. గత కొంతకాలంగా ఇక్కడ పని చేస్తున్న అధికారులు పలు అవినీతి ఆరోపణలతో మారుతూ వస్తున్నారు. ఏ కొత్త అధికారి ఇక్కడ బాధ్యతలు తీసుకున్న అక్రమ వసుల్లె మా బాధ్యత అన్నట్టుగా వ్యవహరిస్తున్నారు. దీంతో కొత్తగూడెం సబ్ రిజిస్టర్ కార్యాలయం అవినీతికి కేంద్ర బిందువుగా మారింది.

ఆఫీసుల్లోకి డాక్యుమెంట్ రైటర్లు, అనధికార వ్యక్తులను అనుమతించొద్దని... స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్ శాఖ కీలక ఉత్తర్వులు జారీ చేసినా.. ఇక్కడి అధికారులు అమలు చేయడం లేదు. డాక్యుమెంట్ రైటర్లే ప్రధాన పాత్ర ,సూత్రధారులుగా ఉంటూ ఈ కార్యకలాపాన్ని చక్క దిద్దుతున్నారు. కొన్ని అనైతిక, వివాద స్థల భూములతో పాటు.. పార్టిషన్ రిజిస్ట్రేషన్ ల పేరిట కోట్ల రూపాయలు కొల్లగొడుతున్నారు. ప్రస్తుతం సబ్ రిజిస్టర్ గా కొనసాగుతున్న వేణుమాధవుని అక్రమ లీలలకు అంతులేకుండా పోతుందనీ పలువురు ఆరోపిస్తున్నారు. ఒక్కో పార్టిషన్ రిజిస్ట్రేషన్ కు రూ 25 వేల నుండి 50 వేల రూపాయల వరకు.. ఇతర అక్రమ రిజిస్ట్రేషన్లకు లక్షల రూపాయలు వసూలు చేస్తున్నట్టు సమాచారం. ఇప్పటివరకు ఈయన బాధ్యతలు చేపట్టిన అనతి కాలంలోనే ఇలాంటివి 1000కి పైగా అక్రమ రిజిస్ట్రేషన్లు చేసి కోట్ల రూపాయలు కూడా పెట్టుకున్నారని తెలుస్తోంది.

### దళారులతో పార్టీషన్ దందా..

కొత్తగూడెం సబ్ రిజిస్టర్ కార్యాలయం పరిధి వ్యాప్తంగా ప్రత్యేక దళారులను ఎంచుకొని పార్టిషన్ దందాను ఇక్కడి అధికారులు కొనసాగిస్తున్నారు. ఈ కార్యాలయంలో చేసే 1/70 లో ఉన్న ఫ్యామిలీ నెంబర్ పార్టేషన్ రిజిస్ట్రేషన్లు దళారులకు, సంబంధిత అధికారులకు కోట్లలో కాసుల వర్షం కురిపిస్తుంది. అమాయక గిరిజన, ఇతర ప్రజల ఆర్థిక అవసరాలను అలుసుగా తీసుకొని కొంతమంది దళారులు వారి వద్ద అందిన కాడికి దండుకుంటున్నారు. కొత్తగూడెం సబ్ రిజిస్టార్ కార్యాలయం పరిధిలోని కొత్తగూడెం, లక్ష్మీదేవి పల్లి, చుంచుపల్లి, పాల్వంచ, జూలూరుపాడు, సుజాతనగర్ అశ్వరావుపేట, చంద్రుగొండ మండలానికి చెందిన అమాయక గిరిజనుల వద్ద నుంచి ఫ్యామిలీ మెంబర్ పార్టేషన్ రిజిస్ట్రేషన్ తో పాటు ఇంటి రుణాల కోసం అని దళారులు ఇప్పటివరకు సుమారు రూ.15 కోట్లు అక్రమ వసూళ్లకు పాల్పడినట్టు తెలుస్తోంది. ప్రైవేట్ బ్యాంకులు తమ వ్యాపారం కోసం పోటీ పడి గ్రామాల్లో ఉన్న ఇళ్లకు కూడా గృహ నిర్మాణ రుణాలను మంజూరు చేస్తున్నాయి. అయితే ఇప్పటికే అప్పుల బాధలో ఉన్న అనేక మంది గిరిజనులు ఈ రుణాలు తీసుకునేందుకు ఆసక్తి చూపటం దళారులకు వరంగా మారింది. ఇదే అదునుగా భావించిన ప్రస్తుత సబ్ రిజిస్టర్, జూనియర్ అసిస్టెంట్, కార్యాలయ సిబ్బంది, డాక్యుమెంట్ రైటర్లుగా కొనసాగుతున్న అక్రమదారులు సిండికేట్ గా మారి ప్రజల నుండి కోట్ల రూపాయలు కొల్లగొడుతున్నారు. ఇప్పటికే పరిసర ప్రాంతాల్లో ఉన్న ఏజెన్సీ గ్రామాల నుండి సుమారు 800 ఫైలు దాకా వీరు చేసినట్టు తెలుస్తుంది. ఇందులో ఒక్కో ఫైలుకు సుమారు 42 లక్ష రూపాయల వరకు వసూలు చేస్తున్నట్టు సమాచారం. దీనికి తోడు ఏజెన్సీలో ఉన్న భూములను గ్రామపంచాయతీలో ఉన్నట్టు అక్రమ కాగితాలను సృష్టించి పార్టిషన్ రిజిస్ట్రేషన్ లో చేస్తున్నట్టు తెలుస్తోంది. అశ్వరావుపేట లోని పలు ఏజెన్సీ భూములను దగ్గర్లో ఉన్న పంచాయతీ భూములుగా అక్రమ కాగితాలను సృష్టించి వకతవకలకు పాల్పడుతున్నట్లు సమాచారం. ఈ ఒక ఏరియాలోనే గడిచిన నెల వ్యవధిలోనే అనధికారికంగా సుమారు 200 ఫైల్లు చేసినట్టు విశ్వసనీయ వర్గాలు తెలుపుతున్నాయి.

### ఇతరుల భూములను అక్రమంగా బదలాయిస్తూ..

ఇతరుల పేరిట పట్టా ఉన్న భూములకు అక్రమ కాగితాలు, ఇంటి నెంబరు సృష్టించి మరొకరి పేరు మీద బదలాయిస్తున్నట్టు ప్రస్తుత సబ్ రిజిస్టర్ మీద ఆరోపణలు ఉన్నాయి. పాల్వంచ పరిసర ప్రాంతంలో ఓ వ్యక్తికి ప్రభుత్వ హక్కులతో చెందిన 1210 గజాల స్థలాన్ని అనధికారికంగా పత్రాలు సృష్టించి మరొకరి పేరు మీద రిజిస్ట్రేషన్ చేసినట్టు తెలుస్తుంది. ఈ భూమిని రెండు భాగాలుగా విభజించి.. పాల్వంచలోని మునిసిపాలిటీల్లో రెండు ఇంటి నెంబర్లు పొంది.. మరొకరి పేరు మీద రిజిస్ట్రేషన్ చేసినట్టు సమాచారం. అయితే ఈ వ్యవహారంలో డాక్యుమెంట్ రైటర్ గా కొనసాగుతున్న అక్రమార్కుడు నరేష్ అనే వ్యక్తి, ఓ కీలక రాజకీయ నేత ప్రధాన పాత్రధారులుగా ఉన్నారు. ఒక్కో డాక్యుమెంట్ కి సుమారు రూ. 4 లక్షల రూపాయలు చొప్పున ఈ బృందం అమామ్యం పుచ్చుకున్నట్టు తెలుస్తోంది. అయితే ఇది గ్రహించిన భూ యజమాని ఇప్పటికే పాల్వంచ పోలీస్ స్టేషన్లో కేసుకై ఫిర్యాదు చేశారు. దీంతోపాటు పాల్వంచలోని ప్రభుత్వ భూములను అక్రమంగా రిజిస్ట్రేషన్ చేసి ఇక్కడి సబ్ రిజిస్టర్ కార్యాలయ సిబ్బంది లక్షల రూపాయలు దండుకుందని వినికిడి. అయితే ఈ పూర్తి ఎపిసోడ్ లో కొత్తగూడెం సబ్ రిజిస్టర్ కార్యాలయ అధికారులు, సిబ్బంది, డాక్యుమెంట్ రైటర్లు గా కొనసాగుతున్న కొందరు కలిసి.. అమాయక ప్రజల నుండి కోట్ల రూపాయలు కొల్లగొట్టారు. దీనికితోడు ప్రభుత్వ భూములు సైతం ఇతరులకు అప్పగించి అందులోనూ అక్రమ వసూళ్లకు పాల్పడ్డారు. గత కొంతకాలంగా కొత్తగూడెం సబ్ రిజిస్టర్ కార్యాలయం కేంద్రంగా జరుగుతున్న ఈ అవినీతి బాగోతంలో నరేష్ అనే వ్యక్తి కీలకంగా వ్యవహరించినట్టు తెలుస్తోంది. గతంలో సాధారణ ఆఫీస్ బాయ్ గా ఉన్న ఈ అక్రమార్కుడు నరేష్.. డాక్యుమెంట్ రైటర్ అవతారం ఎత్తి ప్రస్తుతానికి అనతి కాలంలోనే కోట్ల రూపాయలకు పడగా ఎత్తాడు. ఇదంతా కొత్తగూడెం సబ్ రిజిస్టర్ కార్యాలయంలో బహిరంగంగా నడుస్తున్న కనీసం పట్టించుకునే వారే కరువయ్యారు. అవినీతిని అరికట్టేందుకు ప్రభుత్వం ఏర్పాటు చేసిన ప్రత్యేక వ్యవస్థలు కూడా ఈ వ్యవహారంపై కనీసం కన్నెత్తి చూడటం లేదు. అమాయక గిరిజనుల అవసరాలను అడ్డుగా చేసుకొని దళారులు, డాక్యుమెంట్ రైటర్లు, అధికారులు చేస్తున్న ఈ దందా పై జిల్లా ఉన్నతాధికారులు ఇప్పటికైనా చర్యలు తీసుకుంటారో.... లేదో వేచి చూడాల్సిందే.

# లక్ష్యంపై గురిపెట్టండి

*అశ్వారావుపేట, ఫిబ్రవరి 19, ప్రజాజ్యోతి:*

విద్యార్థులు భవిష్యత్తులో ఉన్నత చదువులకు బాటలు వేసుకునేందుకు తొలి అడుగు పదో తరగతితోనే ప్రారంభ మవుతుంది అని ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ అన్నారు. బుధవారం నియోజకవర్గ కేంద్రంలోని గిరిజన సంక్షేమ బాలికల ఆశ్రమ పాఠశాలను సందర్శించి విద్యార్థినులతో కలిసి భోజనాలు చేసి మెనూ ప్రకారం భోజనాలు అందుతున్న విషయాన్ని విద్యార్థులు అడిగి తెలుసుకున్నారు. పదో తరగతి నెలతో ప్రత్యేక సమావేశమైన పరీక్షలలో పాటించవలసిన మేలుకోవలకు పై సలహాలు సూచనలు చేశారు అనంతరం ఆయన మాట్లాడుతూ విద్యార్థులుగా మీరు నేడు విద్యనభ్యసిస్తున్నారంటే మీ వెనక మీ తల్లిదండ్రులు పడే కష్టాన్ని గుర్తుంచుకోవాలన్నారు. పిల్లలు అనుకున్న లక్ష్యాన్ని సాధించాలని తల్లిదండ్రులు ఎన్నో కోరికలతో ఉంటారని , విద్యాభ్యాసాన్ని అభ్యసిస్తూ పై చదువులు చదివేందుకు ప్రణాళికలు రూపొందించుకోవాలన్నారు. పదవ తరగతి తర్వాత ఇంటర్మీడియట్, నీట్, ఎంసెట్లో వచ్చిన ర్యాంక్ ల ఆధారంగా మీరు అనుకున్నది చదివేందుకు పదో తరగతి మార్కులు ఎంతో అవసరపడతయన్నారు. ప్రతిరోజు ఉదయం సాయంత్రం తప్పనిసరిగా స్టడీ అవర్ జరిగేలా హెచ్ఎం బాధ్యత వహించాలని చదువులో వెనకబడ్డ పిల్లలను టీచర్లు తప్పనిసరిగా బాధ్యతగా వారికి మేలుకువలు నేర్పుతూ అవగాహన కల్పించాలన్నారు. పదో తరగతి విద్యార్థు లు విద్యార్థిని లు పాఠ్యాంశాలపై ఏమైనా సందేహాలు ఉంటే వెంటనే సంబంధిత ఉపాధ్యాయులు గారికి సందేహాలను నివృత్తి చేసుకోవాలన్నారు. ఐదో తరగతి విద్యార్థుల చేత ఉద్దీపకం వర్క్ బుక్ సంబంధించిన అంశాలను కోర్టుపై అర్థాలను అడిగి తెలుసుకున్నారు . పాఠశాలకు సంబంధించిన మైనర్ రిపేర్లు వెంటనే చేయించాలని సంబంధిత ఏఈని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో సహాయ ప్రాజెక్టు అధికారి జనరల్ డేవిడ్ రాజ్, ఎస్ఓ ఉదయభాను, ఏటిడిఓ





చంద్రమోహన్, ఏఈ ప్రసాద్, ఎస్ సి ఆర్ పి రాజబాబు, హెచ్ఎం బావ్ సింగ్ ,పలువురు ఉపాధ్యాయులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# పంచాయతీ ఈఓను సస్పెండ్ చేయాలి

*భద్రాచలం టౌన్, ఫిబ్రవరి 19, ప్రజాజ్యోతి :*



భద్రాచలం భగవాన్ దాస్ కాలనీలోని గత కొన్ని రోజులుగా కాలువ మూసుకుపోయి ఇళ్లల్లో వాడుకున్న మురికి నీరు రోడ్లమీదకి వస్తుందని, నీళ్లు నిలువ ఉండటం వల్ల దుర్వాసన వెదజల్లుతున్నాయని ఈవో దృష్టికి అనేక సార్లు తీసుకెళ్లిన పట్టించుకోవట్లేదని వెంటనే గ్రామపంచాయతీ ఈవోని సస్పెండ్ చేయాలి అని మాజీ ఎంపీటీసీ చేగోండి శ్రీనివాసరావు డిమాండ్ చేశారు. బుధవారం మీడియాకు విడుదల చేసిన ప్రకటనలో ఆయన మాట్లాడుతూ భగవాన్ దాస్ కాలనీలోని మురికి కాలువల పూడికను తీయడం పంచాయతీ ఈవో సిహెచ్ శ్రీనివాస రావు మర్చిపోయారని ఆయన ఎద్దేవా చేశారు. కాలువలు నిల్వ ఉన్న దుర్వాసన వెదజల్లుతుందని దోమలు పెరిగి డెంగు మలేరియా వంటి ప్రమాదకర వ్యాధులు సంభవిస్తున్నాయని ఒక మాజీ ప్రజాప్రతినిధిగా ఈవో దృష్టికి అనేకసార్లు తీసుకెళ్లిన పట్టించుకోవట్లేదని ఆయన పేర్కొన్నారు. ఒక మాజీ ఎంపీటీసీ ఫోన్ లిఫ్ట్ చేయకపోవడం బాధాకరమని ఇక సామాన్య ప్రజల సమస్యలు ఏం పరిష్కారం చేస్తారని ఆయన ప్రశ్నించారు. వేలాది రూపాయలు ఇంటి పన్నుల రూపం లో వసూలు చేస్తున్నారని కానీ ఎక్కడ సమస్య అక్కడ నే ఉంటుందని చెత్తాచెదారం తీసే పరిస్థితి లేదని ఆయన మండిపడ్డారు . ప్రజా సమస్యలు గాలికి వదిలేసి అంగు ఆర్భాటాలు చేస్తున్నారని ఆయన ఎద్దేవా చేశారు .

ప్రజా సమస్యలు పట్టించుకోకుండా నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్న పంచాయతీ ఈవో సిహెచ్ శ్రీనివాస రావును వెం టనే బదిలీ చేయాలని భద్రాచలం పట్ట ణానికి పనిచేసే అధికారిని నియమించాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు.

## కేంద్ర బడ్జెట్ పై వామపక్షాల నిరసన

### బడ్జెట్ కార్పొరేట్లకు లాభం, పేదలపై భారం

### భద్రాద్రిని జల సమాధి చేస్తారా

*భద్రాచలం టౌన్, ఫిబ్రవరి 19 ప్రజాజ్యోతి :*



పార్లమెంటులో కేంద్ర ఆర్థిక శాఖామంత్రి నిర్మల సీతారామన్ ప్రవేశపెట్టిన ప్రజా వ్యతిరేక బడ్జెట్ కార్పొరేట్ సంస్థలకు రాయితీలు పెంచి పేదలపై భారం పెంచేలా ఉందని, తెలంగాణకు నిధులు రాబట్టడంలో బిజెపి ఎంపీలు మంత్రులు వైఫల్యం చెందారని, పోలవరం నిధులు పెంచి భద్రాచలం జల సమాధి చేస్తారా అని వామపక్ష నాయకులు మండిపడ్డారు. బుధవారం కార్మిక, రైతాంగ వ్యతిరేక బడ్జెట్ ను నిరసిస్తూ సిపిఎం, సిపిఐ, ప్రజాపంథా మాస్ లైన్ పార్టీల ఆధ్వర్యంలో భద్రాచలం పట్టణం అంబేద్కర్ సెంటర్లోని అమరవీరుల స్థూపాల వద్ద నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఎం పట్టణ కార్యదర్శి గడ్డం స్వామి అధ్యక్షతన జరిగిన సభలో సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు ఏజె రమేష్, సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు కల్లూరు వెంకటేశ్వర్లు, ప్రజా పందా జిల్లా నాయకులు కెచ్చల కల్పన లు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ లో కార్మికులు, రైతాంగం , పేదల సమస్యలను విస్మరించిందని విమర్శించారు. కార్మికుల చట్టాలను రద్దుచేసి నాలుగు లేబర్ కోడ్ లుగా తీసుకువచ్చిందని ఆ కోడ్ లను రద్దు చేసే ప్రస్తావన బడ్జెట్లో లేకపోవడం దారుణమని అన్నారు. గ్రామీణ పేదలకు ఉపాధి కల్పించే ఉపాధి హామీ చట్టం కు నిధులు కోత విధించిందని అనేక సంవత్సరాలుగా రైతులు పండించిన పంటలకు గిట్టుబాటు ధర చట్టం చేయాలని పోరాడుతున్నప్పటికీ ఈ బడ్జెట్ లో ఆ ప్రస్తావనే లేదని అన్నారు. దేశమంటే మట్టికాదో ఈ దేశమంటే మనసులో అని పార్లమెంటులో ప్రస్తావించిన నిర్మల సీతారామన్ కు బిజెపి కి ఈ దేశంలోని సామాన్య ప్రజలు మనుషులు కాదని కార్పోరేట్లో మాత్రమే వారి దృష్టిలో మనుషులని అందుకే కార్పొరేట్ ల కోసం 10 లక్షల కోట్ల రూపాయలు రాయితీలు కల్పించారని విమర్శించారు. కేంద్ర బడ్జెట్ లో తెలంగాణ రాష్ట్రానికి తీవ్ర అన్యాయం జరిగిందని ఒక్క రూపాయి కూడా నిధులు ప్రకటించలేదని తెలంగాణలో గెలిచిన 8 మంది ఎంపీలు ఇద్దరు కేంద్ర మంత్రులు గుడ్డి గుర్రం పళ్ళు తోముతున్నారా అని ప్రశ్నించారు. నిధులు రాబట్టటంలో బిజెపి ఎంపీలు మంత్రులు, వైఫల్యం చెందారని విమర్శించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎంబీ నర్సారెడ్డి , పార్టీ సీనియర్ నాయకులు జీఎస్ శంకర్రావు, బిబిజి తిలక్ పార్టీ పట్టణ కార్యదర్శి వర్గ సభ్యులు వై వెంకట రామారావు, పి సంతోష్ కుమార్, సిపిఐ నాయకులు మా రెడ్డి శివాజీ సాధన పల్లి సతీష్ కుమార్, ప్రజా పందా మాస్ లైన్ నాయకులు శివకుమార్, సిపిఎం పట్టణ కమిటీ సభ్యులు యు. జ్యోతి, ఎన్ నాగరాజు, డి రాఘవయ్య, కే శ్రీనివాస్, భూపేంద్ర, అజయ్ కుమార్, ఎన్ వి ఎస్ నారాయణ, ఏ రత్నం, జి రాధా,తదితరులు పాల్గొన్నారు.

## నర్సరీ కార్మికులకు మార్చి నుండి కనీస వేతనాలు అమలు

### ఏఐటియుసీ బ్రాంచ్ సహాయ కార్యదర్శి కొంగర వేంకటేశ్వర్లు

*టేకులపల్లి, ఫిబ్రవరి19, ప్రజాజ్యోతి:*



కోయగూడెం ఓసిలో పనిచేస్తున్న నర్సరీ కార్మికులకు కనీస వేతనాల అమలు సింగరేణి యాజమాన్యం ఉత్తర్వులు జారీ చేశారు. కే ఓసి లో నర్సరీ కార్మికుల సమావేశం ఏఐటియుసీ ఆద్వర్యంలో బుధవారం జరిగిన సమావేశంలో బ్రాంచ్ సహాయ కార్యదర్శి కొంగర వేంకటేశ్వర్లు పాల్గొన్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గతంలో సింగరేణిలో కాంట్రాక్టు కార్మికుల సమస్యలు పరిష్కరించాలని చేసిన 18 రోజుల సమ్మె ఎగ్రిమెంట్ లో భాగంగా, ప్రస్తుతం గుర్తింపు సంఘం ఎఐటియుసి కృషి ఫలితంగా సింగరేణి వ్యాప్తంగా నర్సరీ కార్మికులకు మార్చి 1వ తేదీ నుండి కనీస వేతనాలు అమలు,సీఎం పిఎఫ్, బోనస్సు, బ్యాంకు జీతాలు తదితరములు అమలు చేయడానికి సింగరేణి యాజమాన్యం ఉత్తర్వులు విడుదల చేశారని వారు తెలిపారు. సింగరేణి యాజమాన్యం తీసుకున్న నిర్ణయంపై వారు, కార్మికులు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ట్రేడ్స్మెన్ కమిటీ నాయకులు జిఎ శ్రీనివాస్,నర్సరీ కార్మికులు పాల్గొన్నారు.

## తెలుగుదేశం పార్టీలో చేరినా మంగీలాల్ నాయక్

*కొత్తగూడెం, ఫిబ్రవరి 19, ప్రజాజ్యోతి :*



ఎల్ హెచ్ పిఎస్ జిల్లా కన్వీనర్ గా పని చేస్తున్నా భూక్యా మంగీలాల్ నాయక్ ను సోమవారం తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యాలయంలో తెలుగుదేశం పార్టీ జాతీయ అధికార ప్రతినిధి, టీటీడీ బోర్డు సభ్యులు నన్నూరి నర్సి రెడ్డి జెండా కప్పి పార్టీ లోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా మంగీలాల్ నాయక్ మాట్లాడుతూ గతంలో తెలుగుదేశం పార్టీలోనే రాజకీయ ఓనమాలు నేర్చుకున్నానని తిరిగి పార్టీ లో చేరడం ఎంతో సంతోషంగా ఉంది అని గతంలో నర్సిరెడ్డి టిఎన్ఎస్ఎఫ్ అధ్యక్షుడిగా ఉన్న టైం లో పనిచేశానని తెలిపారు. ఇప్పుడు వారి ఆధ్వర్యంలో నేను చేరడం ఆనందంగా ఉందని అన్నారు. కొత్తగూడెంలో ఉన్న స్థానిక నాయకులతో కలసి పార్టీ లో క్రియశిలకంగా పనిచేస్తానని చంద్రబాబు నాయుడు స్ఫూర్తితో తెలంగాణ అధికారంలోకి వస్తాం అని తెలిపారు . తన నియామకానికి సహకారం అందించిన ఖమ్మం పార్లమెంటు తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి కేతినేని హరిశ్చంద్ర, టీడీపీ రాష్ట్ర నాయకులు కాప కృష్ణ మోహన్, ఇల్లందు నియోజకవర్గ ఇన్చార్జ్ ముద్రగడ వంశీ, టీ ఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర నాయకులు చాందావత్ రమేష్ బాబు తదితరులకు కృతజ్ఞతలు తెలిపారు

## కేంద్ర ప్రభుత్వ బడ్జెట్ పై వామపక్షాల నిరసన



*టేకులపల్లి, ఫిబ్రవరి 19,ప్రజాజ్యోతి :*

కేంద్ర ప్రభుత్వం బడ్జెట్ కార్పొరేట్ కు అనుకూలంగా, కార్మిక, కర్షక,పేద ప్రజల వ్యతిరేక ప్రవేశపెట్టినందుకు నిరసిస్తూ బుధవారం టేకులపల్లి మండల కేంద్రంలో వామపక్షాలు నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమానికి సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ మండల కార్యదర్శి కల్తీ వెంకటేశ్వర్లు, సిపిఐ మండల కార్యదర్శి గూగుల్ రామచందర్, సిపిఎం మండల కార్యదర్శి ఈసం నరసింహారావు, చంద్రన్న వర్గం నాయకులు బానోతు ఊక్లా, మాస్ లైన్ మండల నాయకులు జరుపుల సుందర్ లు హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వ్యవసాయ ఉత్పత్తులకు కనీస మద్దతు ధర ఇవ్వాలని, భీమా రంగంలో 100% ఎఫ్ డి ఐ ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. ఉపాధి హామీ పథకంనకు 50% నిధులు కేటాయింపులు పెంచి పట్టణాలకు వర్తింపజేయాలని డిమాండ్ చేశారు. వైద్య, విద్యా రంగాలకు జిడిపి 3 శాతం చొప్పున కేటాయించాలని, ఎస్టి, ఎస్సీ రంగాలకు మహిళ, శిశుసంక్షేమ కేటాయింపులు పెంచాలని డిమాండ్ చేశారు . కార్పోరేట్ పెట్టుబడుదారులకు అనుకూలంగా కార్మిక వర్గానికి, ప్రజలకు వ్యతిరేకమైన కేంద్ర ప్రభుత్వ బడ్జెట్ ను ప్రజలు ప్రజాస్వామ్యవాదులు వ్యతిరేకించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఏఐకేఎంఎస్ జిల్లా నాయకులు హర్జ, గుగులోత్ రామచందర్, డి ప్రసాద్, నోముల భానుచందర్, తోటకూరి సతీష్, భూక్య నర్సింగ్, ఏనుటి నాగయ్య తదితరులు పాల్గొన్నారు.

## రైతులకు సూచనలు, సలహాలు అందించిన ఇనిస్టిసైడ్స్ ఇండియా లిమిటెడ్ కంపెనీ ప్రతినిధులు



*టేకులపల్లి, ఫిబ్రవరి 19, ప్రజాజ్యోతి :*

మండలంలో ఇనిస్టిసైడ్స్ ఇండియా లిమిటెడ్ కంపెనీ వారి ట్రాక్టర్ బ్రాండ్ వారి ఆధ్వర్యంలో పత్తి నిర్వహణ దినోత్సవాన్ని నిర్వహించారు. బుధవారం టేకులపల్లి మండలం కోయగూడెం గ్రామంలో పత్తి పంటకు పిచికారి చేసేటప్పుడు రైతులకు తీసుకోవాల్సిన జాగ్రత్తలను వారు వివరించారు. రైతులకు ఈ మందుల పిచికారిపై పూర్తి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో కంపెనీ సేల్స్ ఎగ్జిక్యూటివ్ ఎం. నరేష్, ఎన్. ఉపేందర్, కె. రాజేష్, ఎం. సురేష్, 70 మంది రైతులు తదితరులు పాల్గొన్నారు.

## అక్రమ ఇసుక రవాణా ట్రాక్టర్ పట్టివేత



*టేకులపల్లి, ఫిబ్రవరి 19,: టేకులపల్లి :*

మండల కేంద్రంలో బోడు ఎక్స్ రోడ్ నందు బుధవారం తెల్లవారుజామున ఆరు గంటల సమయంలో పోలీసులు పెట్రోలింగ్ నిర్వహిస్తుండగా ఏలాంటి అనుమతులు లేకుండా అక్రమంగా ఇసుక రవాణా చేస్తున్న ట్రాక్టర్ ను ఎస్ఐ పోగుల సురేష్ పట్టుకున్నారు. ముర్రెడు వాగు నుండి అక్రమంగా ఇసుక తరలిస్తున్న మంగ్య తండాకు చెందిన బానోత్ శంకర్ పై కేసు నమోదు చేసి ట్రాక్టర్ నీ స్వాధీన పరచుకున్నారు. ఎస్ఐ మాట్లాడుతూ అక్రమంగా రవాణా చేస్తున్న ట్రాక్టర్లు పట్టుబడినట్లైతే కఠినంగా చట్ట పరంగా శిక్షించబడతాయని వారు తెలిపారు. ఈ పెట్రోలింగ్ లో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# డైరక్టర్ (ప్రాజెక్ట్స్ & ప్లానింగ్) గా భాధ్యతలు చేపట్టిన కే.వెంకటేశ్వర్లు

*కొత్తగూడెం సింగరేణి, ఫిబ్రవరి 19, ప్రజాజ్యోతి :*



అండ్రియాల ప్రాజెక్టు జనరల్ మేనేజర్ గా పనిచేస్తూ సింగరేణి సంస్థ డైరక్టర్(ప్రాజెక్ట్స్ & ప్లానింగ్) గా నియామకమైన కే.వెంకటేశ్వర్లు బుధవార ము సింగరేణి ప్రధాన కార్యాలయము లోని డైరక్టర్ (ప్రాజెక్ట్స్ & ప్లానింగ్) ఛాంబర్ నందు పదవీ బాధ్యతలు చేపట్టారు. ఈ సంధర్భముగా అన్ని శా ఖల జనరల్ మేనేజర్లు, అధికారులు, సిఎంఓఏఐ అధికారులు, యూనియన్ నాయకులు, ఉద్యోగులు, డైరక్టర్(పి&పి) కే. వెంకటేశ్వర్లు ని మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చాలు అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు.

## బిజెపి టేకులపల్లి నూతన మండల కమిటీ ఎన్నిక



*టేకులపల్లి, ఫిబ్రవరి 19,ప్రజాజ్యోతి :*

టేకులపల్లి భారతీయ జనతా పార్టీ పూర్తిస్థాయి కమిటీని జిల్లా నాయకులు బాలాజీ నాయక్, మండల అధ్యక్షుడు తేజవత్ శంభు నాయక్ ఆధ్వర్యంలో బుధవారం ఎన్నుకున్నారు. యువ మోర్చ మండల అధ్యక్షుడు భానోత్ వినోద్ కుమార్, ఓబీసీ మోర్చ మండల అధ్యక్షుడు కానుగాల జమాల్, గిరిజన మండల అధ్యక్షుడు బానోత్ లక్ పతి నాయక్, ప్రధాన కార్యదర్శి బాధావత్ సురేష్, అన్వేష్ తదితరులు కమిటీలో ఉన్నారు.

## జెకెఓసి కార్మికులను బదిలీలు చేయవద్దు : వాసిరెడ్డి సీతారామయ్య



*ఇల్లందు, ఫిబ్రవరి 19, ప్రజాజ్యోతి :*

ఇల్లందు జెకె ఓసిని కొనసాగిస్తూ అక్కడి కార్మికులను బదిలీలు చేయవద్దని సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ (ఏఐటియుసి) అధ్యక్షుడు వాసిరెడ్డి సీతారామయ్య, ప్రధాన కార్యదర్శి కొరిమి రాజ్ కుమార్, డిప్యూటీ ప్రధాన కార్యదర్శి కె. సారయ్యలు కోరారు. బుధవారం ఏఐటియుసి బృందం డైరెక్టర్ పిపి కొప్పుల వెంకటేశ్వర్లుకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ ప్రస్తుతం ఇల్లందు ఏరియాలో నడుస్తున్న జేకెఓసి కాల పరిమితి అయిపోయినందున మూసి వేస్తారని కార్మికులను భయభ్రాంతులకు గురిచేస్తున్నారన్నారు. ఇంకా జెకెఓసిలో అపారమైన బొగ్గు నిక్షేపాలు ఉన్నాయని, ఇప్పటి వరకు కార్మికుల సమిష్టి కృషితో జెకెఓసికి అనేక అవార్డులు అందుకున్నారని గుర్తుచేశారు. ఇల్లందుపై ప్రత్యేక దృష్టి సారించి జెకె ఓసిని కొనసాగించాలని కార్మికులను బదిలీలు చేయకుండా ఉండాలని కోరగా, డైరెక్టర్ సానుకూలంగా స్పందించి త్వరలో జెకెఓసి విజిట్ చేసి ఓసిపై నిర్ణయం తీసుకుంటామని, నూతన ఓసి ఎక్స్టెన్షన్ సంబంధించిన పనులు త్వరగతిన పూర్తి చేయడానికి కృషి చేస్తానని, ఓసి నిర్వాసితులకు న్యాయం జరిగేలా చూస్తానని పేర్కొనడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటి ప్రధాన కార్యదర్శి రాంగోపాల్, బాజిసైదా, సురేందర్, రమణమూర్తి తదితరులు పాల్గొన్నారు.

# ఆరోగ్యం పట్ల అప్రమత్తంగా ఉండాలి





*ఇల్లందు, ఫిబ్రవరి 19, ప్రజాజ్యోతి :*

ప్రతి ఒక్కరూ ఆరోగ్యం పట్ల అప్రమత్తంగా ఉండాలని డిపిఎం నాగజ్యోతి సూచించారు. బుధవారం ఇల్లందు నటరాజ మండలి మహిళా సమైక్య ఆధ్వర్యంలో సిఎస్పి బస్తీలోని కమ్యూనిటీ హాల్ లో మానవ అభివృద్ధి విభాగం ఆహార ఆరోగ్య పోషణ, వాష్ కార్యక్రమాలపై గ్రామ సమైక్య ఓబి సభ్యులు, హెల్త్ కమిటీ సభ్యులు, వివోఏలకు ఒకరోజు శిక్షణ కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ సందర్బంగా ఆమె మాట్లాడుతూ ఆహార, ఆరోగ్య పోషణపై అవగాహన ఉండాలని, ఆరోగ్యమే మహాభాగ్యమని, ఆహారంతో ఆరోగ్యం, పోషకాలు నష్టపోకుండా వంట చేసే పద్ధతులు, పిల్లల పోషణ, రక్తహీనత, 1000 రోజుల ప్రణాళిక పరిసరాల పరిశుభ్రత, వ్యక్తిగత పరిశుభ్రత, సిజనల్ వ్యాధులపై అవగహన కలిగి ఉండాలని కోరారు. టిఓటి ఎస్ శిక్షణ తీసుకున్న వారందరు అన్ని గ్రామ సమైక్య స్థాయిలో శిక్షణ ఇవ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో ధన్ సింగ్, ఏపియం దుర్గారావు, సీసీలు నరసింహారావు, నాగేంద్రమ్మ, సంపత్, భూలక్ష్మి, స్వర్ణలత, లాలయ్య, కొమ్మాలు, రామ్మూర్తి, అకౌంటెంట్ నంద కుమారి, ప్రొడ్యూసర్ గ్రూప్ సీఈఓ, ప్రగతి మండల సమైక్య అధ్యక్షులు ఊకే నాగమణి, కార్యదర్శి సౌజన్య, గ్రామ సమైక్య ప్రతినిధులు, వివోఏ సభ్యులు పాల్గొన్నారు.

## పెనం మీద నుంచి పోయిలో పడ్డట్టుంది టీచర్ల పరిస్థితి

**– మాలోత్ గాంధీ నాయక్**

*లక్ష్మీదేవిపల్లి, ఫిబ్రవరి 19, ప్రజాజ్యోతి :*



ఖమ్మం, వరంగల్, నల్గొండ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల బిజెపి అభ్యర్థి పులి సరోత్తమ్ రెడ్డిని మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని బిజెపి పార్టీ లక్ష్మీ దేవి పల్లి మండల అధ్యక్షుడు మాలోత్ గాంధీ నాయక్ కోరారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా లక్ష్మీదేవి పల్లి మండల పరిధిలోని రేగళ్ల ఆశ్రమ హాస్టల్లో ప్రచారం నిర్వహించారు. అనంతరం గాంధీ నాయక్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీపై తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. రాష్ట్రంలో టీచర్ల పరిస్థితి అధ్వానంగా ఉందని, ప్రభుత్వ ఉపాధ్యాయులకు డి ఏ లు ఇవ్వకుండా కేసీఆర్ మోసం చేశారని విమర్శించారు. పాత పెన్షన్ విధానం అమలు చేసేందుకు కేంద్రం అవకాశం కల్పించినప్పటికీ అప్పట్లో కెసిఆర్ కేంద్రానికి దరఖాస్తు పెట్టుకోకుండా సిపిఎస్ విధానాన్నే కొనసాగించారన్నారు. ఇక తాను అధికారంలోకి వస్తే 317 జీవోను సవరిస్తానని చెప్పిన రేవంత్ రెడ్డి కూడా అదే దారిలో నడుస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. టీచర్ల పరిస్థితి పెనం మీద నుంచి పోయిలో పద్దట్లు అయిందని దుయ్యబట్టారు. టి ఏ లు పెండింగ్లో ఉన్న ఈ ప్రభుత్వం ఎందుకు ఇవ్వటం లేదని ప్రశ్నించారు. రిటైర్డ్ ఉద్యోగులకు జీతాలు చెల్లించకపోవడంతో వారంతా తీవ్ర ఇబ్బందులు గురవుతున్నారని తెలిపారు. ఈ అరాచకాలను ప్రశ్నించాలన్నా, టీచర్ల సమస్యలను పరిష్కారం కావాలన్నా బిజెపి అభ్యర్థిని గెలిపించాలని కోరారు . 317 జీవో కోసం పోట్లాడిన పార్టీ బిజెపిని ఆయన గుర్తు చేశారు. ఈ రాష్ట్రంలో ఆరు గ్యారెంటీలు 66 మోసాలతో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిందని గాంధీ విమర్శించారు. ప్రజలకు ఇచ్చిన ఒక్క హామీ కూడా సరిగా నెరవేర్చలేదని ఆరోపించారు . స్వతంత్రం వచ్చిన 75 ఏళ్లలో 40 ఏళ్లు కాంగ్రెస్ పాలించిందని వారి హయాంలో చేయలేని పనులు మోడీ చేసి చూపించారన్నారు. ఈ కార్యక్రమంలో రావుల రాము. జాటోత్ ఆశ. ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు .

## పలు కుటుంబాలను పరామర్శించిన మడత వెంకట్ గౌడ్





*ఇల్లందు, ఫిబ్రవరి 19, ప్రజాజ్యోతి :*

ఇల్లందు పట్టణంలో పలు కుటుంబాలను బుధవారం మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ మడత వెంకట్ గౌడ్ పరామర్శించారు. పట్టణంలోని 17వ వార్డుకు చెందిన ప్రముఖ వ్యాపారవేత్త , సీనియర్ కాంగ్రెస్ నాయకులు ఘన్ శ్యామ్ లాహోటి కొద్ది రోజుల క్రితం అనారోగ్యంతో మృతి చెందగా, వారి స్వగృహానికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించారు. అదేవిధంగా కొద్ది రోజుల క్రితం యాక్సిడెంట్ తో మృతి చెందిన ఇల్లందు మండల బిఆర్ఎస్ పార్టీ నాయకులు దేరంగుల పోశం కుమారుడు దేరంగుల సాయి మృతి చెందడంతో వారి కుటుంబ సభ్యులను పరామర్శించి వారికి అండగా ఉంటానని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఏక్తా హౌస్ టీమ్ సభ్యులు పాల్గొన్నారు.

## భద్రాద్రిలో రెచ్చిపోతున్న దొంగలు

*భద్రాచలం, ఫిబ్రవరి 19 ప్రజాజ్యోతి :*

భద్రాచలం పట్టణంలో దొంగలు రోజురోజుకు రెచ్చిపోతున్నారు. ఇండ్లలో దొంగతనాలకు పాల్పడే దొంగలు ఇప్పుడు ఏకంగా పట్టపగలే చైన్స్ స్నాచింగ్ కు పాల్పడుతుండటంపై పోలీసుల తీరుకు ప్రజలు విస్తుపోతున్నారు. తాజాగా భద్రాచలం పట్టణంలో ఇందిరామార్కెట్ ప్రాంతంలో కిరాణా దుకాణంలో ఉదయం 6 గంటల సమయంలో వాటర్ బాటిల్ కొనుగోలు చేసేందుకు ఇద్దరు వ్యక్తులు వచ్చారు. ఆ వాటర్ బాటిల్ ను వారికి ఇస్తున్న క్రమంలో ఒక్కసారిగా షాపులోని దొంతు సుశీల మెడలో ఉన్న రెండు బంగారు గొలుసులను లాక్కుని అక్కడి నుంచి ఉడాయించారు. ఇదంతా క్షణాల్లో జరగడంతో బాధితురాలు కేకలు విని సమీప ప్రాంతాల వారు అక్కడకు చేరుకున్నారు. 100 డయల్ చేసి సమాచారం అందించడంతో పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని బాధితురాలిని వివరాలు అడిగి తెలుసుకున్నారు. చైన్స్ స్నాచింగ్ కు పాల్పడిన వ్యక్తులను పట్టుకునేందుకు చర్యలు చేపట్టారు. ఏదేమైనా భద్రాచలం పట్టణంలో ఇటీవల కాలంలో దొంగతనాలు రోజురోజుకు పెరిగిపోతున్నాయని, తాజాగా ఈ సంఘటన చోటుచేసుకోవడంతో ప్రజలు ఎప్పుడు ఏం జరుగుతుందోనని భయాందోళనలు వ్యక్తం చేస్తున్నారు. దొంగతనాలు, చైన్స్ స్నాచింగ్ పై పోలీసులు దృష్టి సారించాలని కోరుతున్నారు.



# విద్యార్థుల అభ్యసన సామర్థ్యాల ప్రదర్శన లక్ష్యంగా బాల్ మేళ





**టేకులపల్లి, ఫిబ్రవరి 19,ప్రజాజ్యోతి :**

విద్యార్థుల అభ్యసన సామర్థ్యాల ప్రదర్శన లక్ష్యంగా బాల్ మేళా నిర్వహించనున్నట్లు సులానగర్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయ గుర్రం దేవదాస్ తెలిపారు. బుధవారం సులానగర్ కాంప్లెక్స్ పరిధిలోని ప్రైమరీ స్కూల్లో బాల మేళా కార్యక్రమం కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు గుర్రం దేవదాస్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా హెచ్ఎం మాట్లాడుతూ విద్యార్థిని విద్యార్థులకు చూసి చదవడం , చూడకుండా రాయడం, కూడికలు, తీసివేతలు, గుణకారాలు, భాగాహారాలు బాగా ప్రాక్టీస్ చేయించాలని సూచించారు . విద్యార్థిని విద్యార్థుల ప్రతిభను గుర్తించి ఆయా సబ్జెక్టులలో పాలు పొందిన విద్యార్థిని విద్యార్థులను పరిశీలించి వారిలో చక్కటి ప్రతిభను చూపినవారిని గుర్తించారు. పది పాఠశాలల లోని సుమారు 75 మంది విద్యార్థిని విద్యార్థులు, 20 మంది ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు ఈ బలమేళా కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమం లో కాంప్లెక్స్ సెక్రెటరీ కిషోర్ సింగ్, హెడ్మాస్టర్లు బాబా, రాందాస్, కన్నయ్య పాల్గొన్నారు.

# కుటుంబసభ్యుల ఉదారతతో నేత్రదానం

**భద్రాచలం టౌన్, ఫిబ్రవరి 19, ప్రజాజ్యోతి :**



భద్రాచలం పట్టణం లోని సీతారాం నగర్ కాలనీకి చెందిన మోర్తాల కళావతి (55) బుధవారం ఉదయం గుండెపోటుతో తుదిశ్వాస విడిచారు.ఈ నేపథ్యంలో, ఆమె భర్త సీతారాం రెడ్డి, కుటుంబ సభ్యులు ఉదారత చూపుతూ డాక్టర్ అగర్వాల్ ఐ బ్యాంక్ అధికారులకు సమాచారం అందిచగా వారి సహకారంతో కళావతి నేత్రాలను ఐ హాస్పిటల్ వారికి దానం చేసి, మరొకరి జీవితంలో వెలుగు నింపారు. కళావతి కుటుంబ సభ్యులు చూపిన ఉదారత కు స్వచ్ఛంద సంస్థలు, గ్రామ పెద్దలు, స్థానికులు ప్రశంసలు వ్యక్తం చేశారు.

# కేంద్ర బడ్జెట్ లో రాష్ట్రానికి తీవ్ర అన్యాయం

**ఇల్లందు, ఫిబ్రవరి 19, ప్రజాజ్యోతి :**




కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ లో తెలంగాణ రాష్ట్రానికి నిధులు కేటాయించకుండా తీవ్ర అన్యాయం చేసిందని ఆఖిలపక్ష నాయకులు ఆగ్రహం వ్యక్తం చేశారు. 2025 ఫిబ్రవరి 1న కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ప్రవేశపెట్టిన కార్మిక, ప్రజావ్యతిరేక బడ్జెట్ ను వ్యతిరేకిస్తూ వామపక్షాల పిలుపు మేరకు బుధవారం ఇల్లెందు కొత్త బస్టాండ్ సెంటర్ లో నిరసన చేపట్టారు. అనంతరం సిపిఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ ఇల్లెందు పట్టణ కార్యదర్శి ఎండి. రాసుద్దీన్, సిపిఎం జిల్లా నాయకులు ఎస్ఏ. అబ్దుల్ నబీ, సిపిఐ ఇల్లందు పట్టణ కార్యదర్శి బంధం నాగయ్య, సిపిఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ జిల్లా నాయకులు మోకాళ్ళ రమేష్, సిపిఐ (ఎంఎల్) మాస్ లైన్ జిల్లా నాయకులు నాయిని రాజు,.సిపిఐ (ఎంఎల్) న్యూ డెమోక్రసీ (చంద్రన్న వర్గం) ఇల్లందు సబ్ డివిజన్ కార్యదర్శి బి.రామ్ సింగ్ లు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ఇద్దరు కేంద్ర మంత్రులు ఉన్నప్పటికీ తెలంగాణ రాష్ట్రానికి నిధులు రాబట్టుకోవడంలో విఫలమయ్యారని ఆరోపించారు. ప్రభుత్వ రంగ సంస్థల ప్రైవేటీకరణను ఆపాలని డిమాండ్ చేశారు. ప్రజా పంపిణీ వ్యవస్థను బలోపేతం చేయాలని, సబ్సిడీలు పెంచాలని, రాష్ట్రాలకు నిధులు బదిలీ పెంచాలని డిమాండ్ చేశారు. భీమా రంగంలో 100 శాతం ఎఫ్డిఐ ఉపసంహరించుకోవాలన, వ్యవసాయ ఉత్పత్తులకు కనీస మద్దతు ధర కల్పించాలని డిమాండ్ చేశారు. గత 11ఏళ్లుగా తెలంగాణపై కేంద్ర ప్రభుత్వం వివక్షతను కొనసాగిస్తూనే ఉందని, విభజన చట్టంలోని హామీలు అమలు చేయడం లేదని విమర్శించారు. యూనివర్సిటీల నిర్మాణం కాలేదని, తెలంగాణ రాష్ట్రంలోని వెనుకబడిన జిల్లాల అభివృద్ధికి ఏటా రూ. 450 కోట్లు ఇస్తామని హామీల అమలుకు బడ్జెట్ లో మొండి చేయి చూపించిందని విమర్శించారు. ఇప్పటికైనా ఈ బడ్జెట్ ను ఉపసంహరించుకొని కార్మిక, పేద ప్రజల, రైతాంగ, అనుకూలంగా బడ్జెట్ ను రూపొందించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు చంద్రకళ, మంచాల వెంకటేశ్వర్లు, ఆలేటి కిరణ్, తాళ్లూరి కృష్ణ, రాజు లోథ్, మండల వెంకన్న, అజ్మీర బిచ్చ, ఎస్.కె. యాకూబ్ షావలి, కాంతారావు, ఏ.సాంబ తదితరులు పాల్గొన్నారు.

# బీఆర్ఎస్ విస్తృతస్థాయి సమావేశంలో నియోజకవర్గ నేతలు



**భద్రాచలం, ఫిబ్రవరి 19 ప్రజాజ్యోతి :**

బీఆర్ఎస్ పార్టీ కార్యకలాపాలకు సంబంధించి బుధవారం హైదరాబాద్ లోని తెలంగాణ భవన్ లో జరిగిన బీఆర్ఎస్ విస్తృత స్థాయి సమావేశానికి భద్రాచలానికి చెందిన బీఆర్ఎస్ నియోజకవర్గ నేతలు రావులపల్లి రాంప్రసాద్, మానే రామకృష్ణలు హాజరయ్యారు. బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ ఈ సమావేశానికి హాజరై భవిష్యత్ కార్యక్రమాలపై చర్చించడంతో పాటు వాటిని నియోజకవర్గ వ్యాప్తంగా కార్యకర్తలు, నాయకులకు వివరించి భవిష్యత్ లో బీఆర్ఎస్ విజయం సాధించేందుకు కృషిచేస్తామని వారు తెలిపారు.

# భద్రాద్రి రామయ్యకు నిత్యకల్యాణం



**భద్రాచలం, ఫిబ్రవరి 19 (ప్రజాజ్యోతి ):**

భద్రాచలంలోని శ్రీసీతారామచంద్రస్వామి ఆలయంలో సీతారాముల నిత్యకల్యాణం బుధవారం వైభవంగా నిర్వహించారు. తెల్లవారుజామున ఆలయ తలుపులు తెరిచి స్వామివారికి సుప్రభాతం పలికి, ఆరాధన, ఆరగింపు, సేవాకాలం, నిత్యహోమాలు, నిత్యబలిహారణం తదితర పూజలను భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. నిత్యకల్యాణంలో పాల్గొన్న జంటలకు స్వామివారి ప్రసాదాలు, శేషవస్త్రాలు అందజేశారు.

# బెరుంబోయిన ఆరాధ్య దేవతలైన రెక్కల రామక్క జాతర

## అందరూ ఆహ్వానితులే ఆలయ నిర్వహణ కమిటీ సభ్యులు





**ఆళ్ళపల్లి, ఫిబ్రవరి19, ప్రజాజ్యోతి :**

ఆళ్ళపల్లి మండల పరిధిలోని మర్కోడు గ్రామపంచాయతీ పరిధిలో ఉన్న పెద్దూరు గ్రామంలో అత్యంత వైభవంగా జరగనున్న రెక్కల రామక్క జాతర మహోత్సవం మంగళవారం ప్రారంభమైంది. మంగళవారం రాత్రి ఆలయం వద్ద పూజారులు పూజలు నిర్వహించారు. ఆదివాసి సాంప్రదాయాలతో పెద్దూరు గ్రామంలో ఎదురుకోలు నిర్వహించి వేల్పులొద్ది గుట్ట నుండి సాయంత్రం 6 గంటలకు గర్భగుడికి అమ్మవారు వచ్చింది. రెక్కల రామక్క గద్దెలపై కొలువు తీరగా బుధవారం ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా పలు జిల్లాలను నుంచి వచ్చిన వడ్డెలు వేల్పులను గుడికి చేర్చారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి కొమరం హనుమంతరావు, కొమరం సత్యనారాయణ, మంగపేట మాజీ ఎంపీపీ కొమరం రామ్మూర్తి, కొమరం సురేందర్, కొమరం వెంకటేశ్వర్లు, కొమరం రాంబాబు,పాయం నరసింహారావు, రామ్మూర్తి, సతీష్, పూజారులు కొమరం కనకయ్య, కొమరం సీతయ్య, లాలయ్య, రఘు బాబు,రవి, ఎమ్మెల్యే పిఏ రాజేష్ తదితరులు పాల్గొన్నారు.


# ఘనంగా పార్లమెంట్ సభ్యులు రఘురాంరెడ్డి జన్మదిన వేడులు



**పాల్వంచ, ఫిబ్రవరి 19(ప్రజా జ్యోతి ):**

ఖమ్మం పార్లమెంట్ సభ్యులు రామసహాయం రఘురాంరెడ్డి జన్మదినం సందర్భంగా కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యం లో,కొత్వాల నాయకత్వంలో జన్మదిన వేడుకలు నిర్వహించారు, బుధవారం పాల్వంచలో మంత్రి పొంగులేటి క్యాంపు కార్యాలయంలో బర్త్ డే కేక్ ను రాష్ట్ర మార్కెఫెడ్ డైరెక్టర్, డీసీఎంస్ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు కట్ చేసి, స్వీట్లు పంచిపెట్టారు,కొత్వాల మాట్లాడుతూ ఖమ్మం పార్లమెంట్ సభ్యునిగా ఎన్నికైన నాటి నుండి రఘురాంరెడ్డి జిల్లా అభివృద్ధికి ఎంతగానో కృషి చేస్తున్నారని అన్నారు,ఈ కార్యక్రమంలో కొత్తగూడెం సొసైటీ చైర్మన్ మండే వీరహన్మంతరావు, పాల్వంచ మండల కాంగ్రెస్ అధ్యక్షులు కోండం వెంకన్న, సుజాతనగర్ మండల కాం గ్రెస్ అధ్యక్షులు చింతలపూడి రాజశేఖర్,చుంచుపల్లి మండల కాంగ్రెస్ అధ్యక్షులు ఆంతోటి పాల్, కాంగ్రెస్ నాయకు లు బాలినేని నాగేశ్వరరావు, చింతా నాగరాజు, స్క చాంద్ పాషా, భూక్యా గిరి ప్రసాద్, గంధం నర్సింహారావు, బానోత్ బాలాజీ నాయక్, ఎర్రగుంట నర్సింహారావు, కమలాకర్, తదితరులు పాల్గొన్నారు.

- కనీస నియమాలు పాటించని వైనం
- కొన్ని బంకుల్లో వసతులు ఫుల్
- మరికొన్ని బంకుల్లో వసతులు నిల్
- మరుగుదొడ్లు, గాలి యంత్రాలు ఎక్కడా!
- మొక్కుబడిగా పెట్రోల్ బంకుల నిర్వహణ?
- కానరాని స్టాక్, ధరల పట్టిక!
- మౌలిక వసతుల ఏర్పాట్ల పట్ల నిర్లక్ష్యమా!
- ఓ బంకులో అధికారుల ఆకస్మిక తనిఖీలు?
- నిబంధనలు పాటించాలని ఆగ్రహం
- పెడచెవిన పెట్టిన బంకు నిర్వాహకులు
- అధికారులు స్పందించాలని పలువురి వేడుకోలు




# పెట్రోల్ బంకుల్లో... నిబంధనలు పాతర..?

**ఇల్లందు, ఫిబ్రవరి 19, ప్రజాజ్యోతి :** జిల్లాలోని పెట్రోల్ బంకులలో ప్రభుత్వ నిబంధనలకు పాతర వేస్తున్నట్లు తెలుస్తుంది. కొన్ని పెట్రోల్ బంకులలో నిబంధన మేరకు నిర్వహిస్తున్న కానీ మరికొందరు తమను ఎవరు అడుగుతారని ధీమాలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నట్లు సమాచారం. వాస్తవానికి గ్రామీణ ప్రాంతాల్లో పెట్రోల్ బంకు ఏర్పాటు చేయాలంటే సింగిల్ డిస్పెన్సింగ్ యూనిట్ కు 800 చదరపు మీటర్ల స్థలం, 2 డిస్పెన్సింగ్ యూనిట్ల కోసం 1200 చదరపు మీటర్ల స్థలం అవసరం. అర్బన్ ప్రాంతాల్లో సింగిల్ డిస్పెన్సింగ్ యూనిట్ కు 500 చదరపు మీటర్లు, 2 డిస్పెన్సింగ్ యూనిట్లకు 800 చదరపు మీటర్ల స్థలం అవసరం ఉంటుంది. పెట్రోల్ బంకుల కోసం దరఖాస్తు చేసే వారికి రిటైర్ అవుట్లెట్, ఇతర వ్యాపారాలలో కనీసం 3 సంవత్సరాల అనుభవం ఉండాలి. ఇక దరఖాస్తుదారుడు 21 సంవత్సరాల నుండి 55 ఏళ్లలోపు ఉండి పదవ తరగతి పాసై ఉండాలి. అంతేకాకుండా పెట్రోల్ బంకుల్లో వివిధ రకాల సేవలు అందించాలని ప్రభుత్వం నిబంధనలు ఉన్నాయి. ఉచిత టాయిలెట్స్, ఉచిత మంచినీరు, వాహనాలకు ఉచిత గాలి, ఫస్ట్ ఎయిడ్ కిట్, టెలిఫోన్ వంటి సౌకర్యాలు అందించాలి.

### క్వాలిటీ ప్యూరిటీ చెక్

వినియోగదారులకు నాణ్యమైన ఉత్పత్తిని సరైన పరిణామాన్ని సరైన ధరతో అందించాలి. ఏ పెట్రోల్ బంకులో అయినా పెట్రోల్, డీజిల్ నాణ్యతను తెలుసుకునేందుకు ఫిల్టర్ పేపర్ టెస్ట్ అడిగే హక్కు ఉంటుంది. దీనికి ఎలాంటి చార్జి వసూలు చేయవద్దు. క్వాంటిటీ పైన అనుమానం ఉంటే కూడా చెక్ చేయించుకోవచ్చనేది వినియోగదారుడి హక్కు.

### ఫస్ట్ ఎయిడ్ కిట్

రోడ్లపైన తరచు ప్రమాదాలు జరుగుతుంటాయి. రోడ్లపై వెళ్లే సమయంలో ఎక్కడైనా ఎవరికైనా ప్రమాదం జరిగినప్పుడు సమీపంలోని పెట్రోల్ బంకుకు తీసుకెళ్లినప్పుడు తప్పనిసరిగా ఫస్ట్ ఎయిడ్ పరికరాలు అందుబాటులో ఉంచాలి.

### ఎమర్జెన్సీ కాల్

అత్యవసరమై ఫోన్ కాల్ చేసేందుకు సైతం పెట్రోలు బంకుకు వెళ్ళవచ్చు. అత్యవసర సమయంలో ఎవరికైనా ఫోన్ చేసేందుకు పెట్రోల్ బంకులలో ఉచిత కాల్ సౌకర్యం అందించాలి.

### వాష్ రూమ్స్

స్వచ్ఛభారత్ కార్యక్రమంలో భాగంగా అన్ని బంకులలో వాహనదారులు, ప్రజల సౌకర్యార్థం శుభ్రతతో కూడిన టాయిలెట్లను ఏర్పాటు చేయాలని ఆదేశాలు జారి చేయడం జరిగింది. పెట్రోల్ బంకులలో వాష్ రూమ్స్ తప్పనిసరిగా ఉండాలి. ప్రయాణించే సమయంలో మహిళలు, చిన్నపిల్లలు బయటకు వెళ్లేందుకు ఇవి అందుబాటులో ఉంటాయి. హైజానిక్ టాయిలెట్స్, మరుగుదొడ్లు తప్పనిసరి. వీటికి ఎలాంటి డబ్బులు చెల్లించాల్సిన అవసరం ఉండదు. వినియోగదారుడు కాకపోయినా అత్యవసర పరిస్థితులలో టాయిలెట్స్ వినియోగించుకోవచ్చు.

### త్రాగునీరు

పెట్రోల్ బంకులలో పరిశుభ్రమైన త్రాగునీరు తప్పనిసరిగా ఏర్పాటు చేయాలి. అవసరమైతే ఆ మంచినీటిని త్రాగడంతోపాటు బాటిల్స్ లలో తీసుకెళ్లవచ్చు.

### వాహనాలకు ఉచిత గాలి

పెట్రోల్ బంకుల్లో ప్రతి వాహనదారులు వారి వాహనాలలో ఉచితంగా గాలి నింపుకోవచ్చు. ఒకవేళ వాహనాలలో గాలి నింపిన తర్వాత ఎవరైనా డబ్బులు అడిగితే సంబంధిత అధికారులకు ఫిర్యాదు చేయవచ్చు.

### మరెన్నో ..

పెట్రోల్ బంకులలో పెట్రోల్, డీజిల్ కొనుగోలు చేసిన తర్వాత ఖచ్చితంగా బిల్లును అడిగి తీసుకోవచ్చు. సలహా, ఫిర్యాదు పుస్తకాన్ని ఎల్లప్పుడూ వినియోగదారులకు అందుబాటులో ఉంచాలి. స్టాక్, ధరల పట్టిక, పని వేళలు, సెలవుల పట్టికను వినియోగదారులకు తెలిసేలా బోర్డు ఏర్పాటు చేయాలి. టాయిలెట్స్ ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచాలి. డీలర్, చమురు కంపెనీ, సిబ్బంది పేరు, ఫోన్ నెంబర్లు ప్రదర్శించాల్సి ఉంటుంది. శిక్షణ పొందిన సిబ్బందితోపాటు భద్రత సాధనాలు తప్పనిసరిగా అందుబాటులో ఉండాలి. 24 గంటలు నీటి సౌకర్యం కలిగి ఉండాలి. ఈ సేవలను పెట్రోల్ బంకులలో తప్పనిసరిగా అమలు చేయాలని పక్షంలో ఫిర్యాదు చేస్తే వారిపై క్రమశిక్షణ చర్యలు తీసుకోవచ్చు. మొదటి ఉల్లంఘన క్రింద 15 రోజులపాటు ఇందన అమ్మకాలను రద్దు చేసే అవకాశం ఉంటుంది. రెండోవ నిబంధన ప్రకారం పెట్రోల్ బంకులు 30 రోజుల పాటు ఇందన అమ్మకాలను రద్దు చేయవచ్చు. మూడోసారి నిబంధనలను అతిక్రమిస్తే పెట్రోల్ బంక్ డీలర్ షిప్ రద్దు చేసే అవకాశం ఉంటుంది. ఇలా ప్రభుత్వ నిబంధన మేరకు పెట్రోల్ బంకులను నిర్వహించాల్సి ఉన్నప్పటికీ సంబంధిత శాఖ అధికారులు పర్యవేక్షణ ఉన్నప్పటికీ వారికి ఏదో మరమ్మత్తులు ఉన్నాయని సాగు చెబుతూ తూతూమంత్రంగా నిర్వహిస్తున్నట్లు తెలుస్తుంది. అంతేకాకుండా కొన్ని పెట్రోల్ బంకుల్లో నిబంధనలను తుంగలో తొక్కి సమాచార పట్టికలను ఏర్పాటు చేయకపోవడం గమనార్హం. ముఖ్యంగా పెట్రోల్ బంకుల్లో ఇలాంటి మౌలిక వసతులు కల్పించడం లేదని ఆరోపణలు ఉన్నాయి. గత కొన్ని రోజుల క్రితం పట్టణంలోని ఓ పెట్రోల్ బంకులో అధికారులు ఆకస్మిక తనిఖీలు చేసి బంకు నిర్వహణ పట్ల అధికారులు అసంతృప్తి వ్యక్తం చేసినట్టు సమాచారం. ఆ పెట్రోల్ బంకులో ఫ్రీ హెయిర్, మరుగుదొడ్లు ఎందుకు ఏర్పాటు చేయలేదని సూటిగా ప్రశ్నించినట్టు తెలుస్తుంది. అధికారులు పెట్రోల్ బంకులను తనిఖీ చేసి నిబంధనలు పాటించాలని గట్టిగా హెచ్చరించిన గాని ఆ బంకు నిర్వాహకులు మాత్రం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నట్లు కండ్లకు కనిపిస్తుంది. ఇప్పటికైనా అధికారులు చొరవచూపి ప్రభుత్వం నిబంధన ప్రకారం పెట్రోల్ బంకుల్లో ప్రజలు, వినియోగదారులకు వసతులు సేవలు అందించేలా చూడాలని ప్రజలు, వినియోగదారులు కోరుతున్నారు.

> **పెట్రోల్ బంకుల్లో మౌలిక వసతులు తప్పనిసరి**
>
> **భద్రాద్రి కొత్తగూడెం జిల్లా డిసిఎస్ఓ, రుక్మిణి దేవి**
>
> ప్రభుత్వ నిబంధనల మేరకు పెట్రోల్ బంకుల్లో మౌలిక వసతులను తప్పనిసరిగా ఏర్పాటు చేయాలి. తాము పెట్రోల్ బంకులను తనిఖీ చేసే క్రమంలో మరమ్మతులు ఉన్నాయని చెబుతున్నారు. ఒకవేళ ప్రభుత్వ నిబంధన మేరకు మౌలిక వసతులు కల్పించని పెట్రోల్ బంకులపై తనిఖీలు నిర్వహించి చట్టపరమైన చర్యలు తీసుకుంటాం.